# నాదలోల హృదయా!

పల్లవి: నాదలోల హృదయా! శివ శివ
నీవె రక్ష సదయా! హర హర

**1.** గరళకంఠ! సాంబా! శంభో!
గురువరాతి సౌమ్యా! దేవా!
మాలో మదమూ కరగా రావా
శివుడా! భవుడా! హరుడా! సఖుడా!

**2.** నందికేశ నమితా! నాథా!
వీరభద్ర రూపా! శంకర!
శమదా దమదా శుభదా సుఖదా
పరమా! పశుపా! విమలా! విజయా!

**3.** గంగతల్లి తలపై మేనులో
గౌరిదేవి ఉండా!
పరమశాంతి నిండే శివుడిని
కంటి నిండ చూడా!
తల్లీ తండ్రీ గురువూ శివుడే
సచిదా నందుడు శివుడే శివుడే